# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 13-03-2018.**

## అర్ధరాత్రి బడ్డికొట్టు దొంగతనం చేసి పారిపోతున్న నిందితుడిని చాకచక్యంతో పట్టుకోవడం జరిగింది

నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో పటిష్టమైన నిఘావ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. అంతే కాకుండా సమాచారం అందిని వెంటనే సంఘటనా స్థలానికి అతి తక్కువ సమయంలో వెళ్ళి సమస్యని అదుపు చేయడానికి పటిష్టంగా చర్యలు తీసుకోబడ్డాయి. ది.12.03.2018వ తేది అర్ధరాత్రి సుమారు 2.30 గంటల సమయంలో విజయవాడ సత్యన్నారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బోసుబొమ్మ, కొత్త వంతెన సమీపంలో ముగ్గురు వ్యక్తులు బడ్డి కొట్టు పగలకొట్ట దొంగతనం చేసి బైకుపై పారిపోతున్నట్లు ఒక పౌరుడు కంట్రోల్ రూమ్‌కు కాల్‌చేసి చెప్పగా సమాచారం అందుకున్న కంట్రోల్‌రూమ్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై రాత్రి గస్తీ తిరుగుతున్న బీటు సిబ్బందికి తెలపగా నిందితులను వెంటాడి చాకచక్యంగా వ్యవహరించి పట్టుకోవడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే.... ది.12.03.2018వ తేది తెల్లవారు జామున సుమారు 2.30 గంటల సమయంలో బోసుబొమ్మ, కొత్త వంతెన సమీపంలో ముగ్గురు వ్యక్తులు బడ్డికొట్టు పగలకొట్టి దొంగతనం చేసి బైకుపై పారిపోతున్నట్లు ఒక పౌరుడు పోలీస్ కంట్రోల్ రూమ్‌కు కాల్ చేసి చెప్పడం జరిగింది. వెంటనే అ ప్ర మ త్త మై న కంట్రోల్‌రూమ్ సిబ్బంది వెంటనే సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ రాత్రి గస్తీ తిరుగుతున్న బీటు సిబ్బందికి సెట్ ద్వారా సమాచారం ఇచ్చి నైట్ రౌండ్ ఆఫీసర్ గారికి తెలియచేయడం జరిగింది వెంటనే నైట్ రౌండ్ ఆఫీసర్ విజయవాడ నగరంలో నైట్ బీటు సిబ్బందికి, రక్షక్ సిబ్బందికి, బ్లూకోట్ సిబ్బందికి మరియు ఆయాపోలీస్‌స్టేషన్ నైట్ రౌండ్ సిబ్బంది వెంటనే వాహనాల తనిఖీలు చేపట్టి అప్రమతం చేసి నిందితులను గురించి గాలించడం జరిగింది.

ఈ క్రమంలో సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ నైట్ బీటు తిరుగుతున్న పిసి-480, శ్రీ ఆర్.కాళి నాగ వరప్రసాద్, హెచ్‌జి-264 శ్రీ బాషా, గారు వెంటనే అప్రమత్తమై సంఘటన జరిగిన కొత్తవంతెనకు చేరుకుని చుట్టుప్రక్కలా విచారించి నిందితుల గురించి గాలించగా ముగ్గురు వ్యక్తులు బైకుపై వేగంగా బీటు సిబ్బందిని చూసి వెళ్ళుతున్న వారిని గమనించి బీటువారు వారిని వెంబడించగా ఆ బైకుపై వ్యక్తులు రమా ఆయిల్ మిల్లు సందులోవెళ్ళగా వారిని గమనించిన బీటు సిబ్బంది వారికి అనుమానం రాకుండా వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా ముగ్గురు వ్యక్తులలో ఒక వ్యక్తి బండి దిగి పారిపోయే ప్రయత్నం చేయగా వెంటనే బీటు కానిస్టేబుల్ శ్రీ కాళి నాగ వరప్రసాద్ అతనిని వెంబడించగా అతను ఎ.కె.టి.పి స్కూల్ గోడ దూకి పారిపోయి అక్కడే ఉన్న ముళ్ళ పోదలో దూరడం జరిగింది. వెంటనే బీటు కానిస్టేబుల్ చాకచక్యంగా పట్టుకునే ప్రయత్నం చేయగ సదరు నిందితుడు రాళ్లతో హోంగార్డును గాయపర్చి పారిపోవటానికి ప్రయత్నం చేశాడు. బీటు కానిస్టేబుల్ సదరు నిందితుడిని గోడదూకి గాయాలు అయినప్పటికి వెంబడించి వెంటనే చాకచఖ్యంగా ధైర్యంగా ఎదుర్కొని అతనిని పట్టుకున్నాడు. అంతట వెంటనే అతనితో ఉన్న బీటు హోంగార్డు బాషా నైటు రౌండ్ రక్షక్‌కు మరియు నైట్ రౌండ్ ఇంచార్జికి ఇతర బీట్ల సిబ్బందికి సమాచారం తెలపగా వెంటనే అప్రమత్తమైన నైట్ రౌండ్స్ రక్షక్, నైట్ డ్యూటి సిబ్బంది మరియు నైట్ రౌండ్ ఇంచార్జి సంగటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అందుపులోకి తీసుకోవడం జరిగింది

పట్టుబడిన నిందితుడు పాతనేరస్థుడు ఏబియేలు విజయవాడ నగరంలో వివిధ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో దొంగతనాలు మరియు తీవ్రనేరాలకు పాల్పడి జైలుకు వెళ్ళి బెయిల్‌పై బయటకు వచ్చి మరలా నేరాలను చేయడం ప్రారంబించినాడు.

సమయస్ఫూర్తితో వ్యవహరించి ధైర్యసాహసాలను ప్రదర్శించి దొంగను పట్టుకున్న పిసి-480, శ్రీ ఆర్.కాళి నాగ వరప్రసాద్, హెచ్‌జి-264 శ్రీ బాషా, హెచ్‌జి-847 శ్రీ పవన్ కుమార్‌లను విజయవాడ నగర పోలీస్ కమీషనర్‌గారు అభినందించినారు.

నిందితుడిని వెంటాడి పట్టుకున్న కానిస్టేబుల్ మరియు హోంగార్డులకు ఉన్నతాధికారులు రివార్డును అందచేయడం జరిగింది.

-- xx --